News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :153 | ఖమ్మం | ఆదివారం, జూలై 21, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే
# జాబ్ క్యాలెండర్

**ఏటా మార్చిలోగా అన్ని శాఖల్లో ఖాళీల సేకరణ**

**జూన్ 2లోగా నోటిఫికేషన్లు**

**డిసెంబరు 9లోగా నియామకాలు**

**సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి**


వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :త్వరలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏటా మార్చిలోగా అన్ని శాఖల నుంచి ఖాళీల వివరాలు సేకరించి జూన్ 2లోగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీచేసి డిసెంబరు 9లోగా నియామకాలు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. శనివారం ప్రజాభవన్‌లో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 2023లో తెలంగాణ నుంచి సివిల్స్‌కు ఎంపికైన 35 మందిని, ఐఎఫ్‌ఎస్‌కు ఎంపికైన ఆరుగురిని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ ఏడాది(2024) సివిల్స్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులకు సింగరేణి సంస్థ తరపున రూ.లక్ష చొప్పున సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యం. గత పదేళ్లలో నిరుద్యోగులకు

## 1.50 లక్షల కోట్లతో మూసీ అభివృద్ధి ..
# టూరిజం హబ్ గా హైదరాబాద్

- ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రం చేస్తం
- గోపన్ పల్లిలో ఎకరం రూ.వంద కోట్లు
- ఐటీ ఫార్మా సంస్థలతోనే భూముల ధర పెరిగింది
- ఇక్కడికి ఎవరొచ్చినా అక్కున చేర్చుకుంటం
- జంటనగరాల అభివృద్ధి కోసమే హైడ్రా వ్యవస్థ
- గోపన్ పల్లి ఫ్లై ఓవర్ ప్రారంభించిన సీఎం





వివరాలు 2లో..






షాద్ నగర్ మెకానిక్ అసోసియేషన్ పరిగి
రోడ్ హనుమాన్ మోటార్స్ శివకుమార్

## 25న తెలంగాణ
# కేబినెట్ భేటీ

- 25న ఉదయం అసెంబ్లీ కమిటీ హాలులో కేబినెట్ భేటీ
- వాస్తవిక అంచనాలతో బడ్జెట్‌ను రూపొందించాలని ఆర్థిక శాఖకు ప్రభుత్వం సూచన
- వంద శాతం వ్యయం లక్ష్యాన్ని సాధించేలా బడ్జెట్ రూపకల్పన చేయాలన్న ప్రభుత్వం

వివరాలు 2లో..





# రోజంతా ముసురు వాన

**రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి వర్షాలు**

**అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వేంపల్లెలో 13.2 సెం.మీ.**

**రెవెన్యూ అధికారుల సెలవుల రద్దు: మంత్రి పొంగులేటి**

సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా మబ్బులు ముసురేశాయి. శనివారం అంతా తేలికపాటి జల్లులు కురుస్తూనే ఉన్నాయి. ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మాత్రం పలు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. ఆయా ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం వేంపల్లెలో 13.2 సెంటీ

వివరాలు 2లో..



# ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీసేందుకు...జగన్ రెడ్డి కుట్ర

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ వెళ్ళి ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి సాయం చేయండని చంద్రబాబు మొరపెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులకు పాలన ఎలా ఉండాలో దిశా నిర్దేశం చేస్తున్న చంద్రబాబు పార్లమెంట్ సభ్యులు కేంద్రంతో ఎలా వ్యవహరించాలో నొక్కి నొక్కి చెబుతున్నారు. కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ సర్కారులో టిడిపి భాగస్వామ్యం కీలకమైన ఈ తరుణంలో కోరిన పదవులు వచ్చి పడతాయి. కానీ పదవుల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా చంద్రబాబు పని చేస్తున్నారు.

ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసానికి విరిగి వేసారిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడడానికి ఎంత ఆవేశంగా.. ఎంత ఆలోచనతో.. ఓటు వేశారో.. మనం కళ్ళారా చూశాం. తెలుగుదేశం- జనసేన- బిజెపి కూటమికి 164 సీట్లు కట్టబెట్టిన జనం.. జగన్ రెడ్డి పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారంటే వారి ఆకాంక్ష ఏమిటో మనందరికీ స్పష్టమవుతోంది.

కానీ రాష్ట్రంలో ఏం జరుగుతోంది? వైసీపీ దుష్పరిపాలన పరిణామాలు ఇంకా పూర్తిగా అంతం కాలేదు. జగన్ రెడ్డి అనుచర (అసుర) గణం అరాచకాలకు అడ్డుకట్ట పడడం లేదు. ఆనాడు ప్రతిపక్ష టిడిపి శ్రేణులపై దాడులు చేసి దొంగే.. బాధితులపై దొంగ.. దొంగ.. అని ముద్ర వేశాడో.. ఇప్పుడూ అదే పరిస్థితి రాష్ట్రం నలుమూలలా కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా టిడిపి శ్రేణులది బాధితుల పాత్రే అవుతోంది. వైసీపీ అరాచకాలకు ఏదో ఒక మూల టిడిపి కేడర్ బలవుతూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ కాలకూటం విషం కక్కుతోంది. నీలి మీడియా చంద్రబాబు పాలనపై తప్పుడు రాతలు రాస్తూ.. విద్వేషపు కూతలు కూస్తూ.. ప్రజల దృష్టి మళ్ళించే ప్రయత్నం చేస్తోంది. వైసీపీ పెయిడ్, పేటిఎం సోషల్ మీడియా రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందంటూ గగ్గోలు పెడుతూనే ఉంది. ఎందుకిలా జరుగుతోందంటే.. దానికి ఒకటే జవాబు... చంద్రబాబు పుణ్యమాని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంటే.. చూసి ఓర్వలేక దానిని దెబ్బ తీసే కుట్ర ఇది.. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంతంత ప్రగల్భాలు పలికి ఇంత దారుణంగా ఓడిపోయిన తర్వాత ఏ మొహం పెట్టుకొని ప్రజల మధ్యకు రాగలడు? అసలు రాష్ట్రంలో ఉంటాడా.. విదేశాలకు పారిపోతాడా? అని అనుకున్న వారందరూ జగన్ గురించి చాలా తక్కువ అంచనా వేశారనే చెప్పవచ్చు. తాడేపల్లి, బెంగళూరు ప్యాలస్ లలో నెలరోజులు మేథోమథనం చేసిన తర్వాత ఇకపై ఏ విధంగా ముందుకు సాగాలో జగన్ మార్గం కనిపెట్టినట్లే ఉన్నాడు. చేతిలో ఉన్న బలమైన మీడియా, సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని గట్టిగా దుష్ప్రచారం చేస్తూ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ తప్పటడుగులు వేసేలా చేయడమే వ్యూహమని జగన్ తాజా ట్వీట్ స్పష్టం చేస్తోంది.

ఇప్పటికే వినుకొండ బురదని చంద్రబాబుకి పూసేందుకు నానా ప్రయత్నాలు చేశాడు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ మీడియా సంస్థలని ట్యాగ్ చేస్తూ జగన్ ఓ ట్వీట్ వేశారు. దాని సారాంశం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. శాంతి భద్రతలు క్షీణించాయి. రాష్ట్రంలో వైసీపిని అణగద్రొక్కేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలతో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. చంద్రబాబు నెలన్నర రోజుల పాలనలోనే రాష్ట్రంలో ఎక్కడ చూసినా హత్యలు, అత్యాచారాలు, భౌతిక దాడులు, విధ్వంసం, రాజకీయ కక్ష సాధింపులే కనిపిస్తున్నాయి. వినుకొండలో జరిగిన హత్య ఇందుకు తాజా నిదర్శనం. ఏపీ సిఎం మరియు కొందరు అధికారులే ఈ హింసను ప్రేరేపిస్తున్నారు. అందువల్ల రాష్ట్రంలో గూండాలు, హంతకులు యధేచ్ఛగా తిరుగుతున్నారు. కనుక ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఈ అరాచకాలపై సీబీఐ దర్యాప్తు అవసరం. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితులపై ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు దృష్టి పెట్టాలని నేను కోరుతున్నాను.

వినుకొండలో టిడిపి గూండా దాడిలో చనిపోయిన షేక్ రషీద్ కుటుంబానికి సంతాపం తెలుపుతున్నాను. జాతీయ మీడియా సంస్థలకు కూడా జగన్ ఈ సందేశం పంపించారు. దీనిని గమనిస్తే జగన్ ఏదో యధాలాపంగా శాంతి భద్రతలు క్షీణించాయని మాట్లాడటం లేదని, ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీసే వ్యూహమని అర్ధమవుతుంది. నేడు కాకపోతే రేపైనా చంద్రబాబు ప్రభుత్వం తనపై రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటుందని జగన్ రెడ్డికి ముందే తెలుసు. కనుక జగన్ రాష్ట్రం విడిచి పారిపోతాడని అందరూ అనుకున్నారు. కానీ టిడిపి కంటే ముందే, చాలా వేగంగా ఈ వ్యూహంతో చంద్రబాబు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసి ఎదురుదాడి చేస్తూ తన జోలికి రాకుండా చేయాలని జగన్ వ్యూహంగా కనిపిస్తోంది. చంద్రబాబు పట్ల ఉన్న నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి మొదటి నుండీ చంద్రబాబు చెబుతున్న మాదిరిగా 'సంపద సృష్టి' జరిగితే.. ఆ సంపదను చంద్రబాబు ప్రజలకు పంచి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తే.. జగన్ రెడ్డికి 'మరో ఛాన్స్' అనే మాట మరిచిపోవలసిందే. 'ఒక్క ఛాన్స్' అని అడిగి రాష్ట్రాన్ని 30 ఏళ్ళు వెనక్కి నెట్టిన జగన్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకుని అరాచకం సృష్టించాలని కుట్రలు పన్నుతున్నాడు. వినుకొండలో వైసీపీ కార్యకర్తలు ఇద్దరు కొట్టుకుని అందులో ఒకరు మరణిస్తే ఏదో మారణహోమం జరిగినట్లు గగ్గోలు పెట్టిన జగన్ ఢిల్లీ వేదికగా రచ్చ చేయాలని చూస్తున్నాడు. కానీ ఐదేళ్లలో జగన్ రెడ్డి, అతని అనుచర (అసుర) గణం అకృత్యాలపై చర్యలు తీసుకుంటే మాత్రం 'కక్ష సాధింపు' అని గగ్గోలు పెడతాడేమోనని కూటమి నేతలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీనమేషాలు లెక్కిస్తున్నారు. వైసీపీ దుర్మార్గాలపై చర్యలు తీసుకునే విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోవాలి.

రఘురామకృష్ణంరాజుపై గత ప్రభుత్వ అధికార దాడిపై ఎలా కేసు నమోదు చేశారో... మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకల దాడిపై దర్యాప్తు ఏవిధంగా ముందుకు వెళుతుందో.. కృష్ణా జిల్లా గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసు ఏ విధంగా రీ ఓపెన్ అయిందో.. అదే విధంగా రంపచోడవరంలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి. కరోనా సమయంలో మాస్కులు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ పై పిచ్చోడని ముద్ర వేసి మరీ ఆయన మరణానికి కారణమైన ప్రతీ ఒక్కరి పైనా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన పాపానికి అమరనాథ్ గౌడ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి కిరాతంగా సజీవ దహనం చేసిన నేరస్థులకు శిక్ష పడేలా చూడాలి. జగన్ రెడ్డికి జిందాబాద్ చెప్పాలని పీక మీద కత్తి పెట్టినా చలించకుండా జై తెలుగుదేశమంటూ బలైపోయిన చంద్రయ్య ఆత్మార్పణకు సమాధానం చెప్పాలి. ఇలా.. ఒకటా.. రెండా... రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి ఘటనలు కోకొల్లలు. వాటన్నింటి పైనా చర్యలు తీసుకోవాలి. ఇది కక్ష సాధింపు కాదు.. ధర్మ పరిరక్షణ..

అసలు ఇవన్నీ కాదు.. 32 సిబిఐ, ఇడి కేసులు ఉన్న జగన్ రెడ్డిపై చర్యలు ఏవి? ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని శుక్రవారం విచారణలు ఎగ్గొట్టిన జగన్ రెడ్డి మాజీ అయ్యాక కూడా కోర్టు మెట్లు ఎందుకు ఎక్కడం లేదు? కేంద్రంతో మాట్లాడండి.. ఆ కేసుల దర్యాప్తు వేగం పుంజుకునేలా చూడండి.. చంద్రబాబు నాయుడు గారూ.. మీరు మారానని నిరూపించండి... అని టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలు గగ్గోలు పెడుతున్నారు.

# ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్

- మొదటి పేజీ తరువాయి

తీరని నష్టం జరిగింది. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశాం. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సివిల్స్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులకు ఆర్థిక సాయం అందిస్తున్న సింగరేణికి అభినందనలు. సివిల్స్‌లో తెలంగాణ జెండా ఎగరేసి జాతీయ స్థాయిలో సత్తా చాటాలి. ప్రిలిమ్స్ విజేతలు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాం. వీరిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ నుంచి మరింతమంది నిరుద్యోగులు సివిల్స్‌కు ప్రయత్నించాలి" అని చెప్పారు.

సింగరేణి కృషి అభినందనీయం

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సివిల్స్ లాంటి పోటీపరీక్షలకు సన్నద్ధం కావడం అభ్యర్థులకు వ్యయప్రయాసలతో కూడిన అంశమన్నారు. వారికి ఆర్థిక తోడ్పాటును అందించడం ద్వారా ఇబ్బందులను తీర్చాలన్న మంచి లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సింగరేణి తరఫున దీన్ని చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ తాను సివిల్స్ పాసై ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలో ముఖ్యమంత్రిని కలవడానికి రెండేళ్ల సమయం పట్టిందని గుర్తుచేసుకున్నారు. నేడు సివిల్స్‌లో విజేతలను అభినందించేందుకు, సివిల్స్ మెయిన్స్ పరీక్షలు రాయబోతున్న యువతకు ఆర్థిక చేయూతనిచ్చి ఆశీర్వదించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులంతా రావడం గొప్ప విషయమన్నారు. తొలుత సింగరేణి సీఎండీ ఎన్.బలరాం స్వాగతోపన్యాసం చేస్తూ.. తాను సివిల్స్ పరీక్షల కోసం ప్రిపేరయ్యే సమయంలో కోచింగ్ కోసం రూ.2 వేలు లభించక ఇబ్బందిపడ్డానని, రూ.50 విలువైన పుస్తకం కొనేంద%రి%్నకు వారం వేచిచూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలాంటి ఇబ్బందులను దూరం చేసి తెలంగాణ నుంచి వీలైనంత ఎక్కువ మంది సివిల్స్‌లో విజయం సాధించేలా ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యసాధనలో సింగరేణి భాగస్వామిగా ఉండటం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధిస్తున్న దాదాపు 300 మందిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం సింగరేణి నుంచి అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇంకా ఎంపీలు రఘురాంరెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, ప్రేంసాగర్‌రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మట్టా రాగమయి, కనీస వేతనాల కమిషన్ ఛైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధనశాఖ కార్యదర్శి రొనాల్డ్‌రాస్, ఆర్థికశాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోజంతా ముసురు వాన

- మొదటి పేజీ తరువాయి

మీటర్ల వర్షపాతం నమోదైంది. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటితో ఉద్ధృతంగా సాగుతోంది. ఎగువ ప్రాంతం నుంచి వరద వస్తుండడంతో ఆదివారం ఇంకొన్ని అడుగుల నీటిమట్టం పెరగనుందని కేంద్ర జల సంఘం అధికారులు అంచనా వేస్తున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు, ఏటూరునాగారం వద్ద కూడా గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. జంపన్న వాగు పొంగిపొర్లుతుండడంతో ఎలిశెట్టిపల్లి, కొండాయి, మల్యాల గ్రామాల మధ్య పడవలతో రవాణా కొనసాగిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుండడంతో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వరంగల్‌లోని భద్రకాళి చెరువు, హనుమకొండలోని వడ్డేపల్లి చెరువులు నిండి మత్తడిపోస్తున్నాయి. అలుబాక సమీపంలోని గోదావరిలో చేపల వేటకు వెళ్లి శుక్రవారం గల్లంతైన బానారి పగిడిద్దరాజు మృతదేహం శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం సమీపంలోని గోదావరిలో లభ్యమైంది. విస్తారంగా కురుస్తున్న వర్షానికి భూపాలపల్లిలో మూడు రోజులుగా బొగ్గు ఉత్పత్తి నిలిచింది. కేటీకే-1, 2, 3 ఉపరితల గనుల్లో బొగ్గుతో పాటు మట్టి పనులు నిలిచిపోయాయి.

### కొనసాగుతున్న వాయుగుండం

పశ్చిమ- మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం ఒడిశా- ఛత్తీస్‌గఢ్‌ల వైపు వాయవ్య దిశగా కదులుతున్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో వర్షాలకు అవకాశం ఉందని సూచించింది. ఆదివారం ఆదిలాబాద్, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో భారీ, మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు పేర్కొంది.

# ప్రజలు తిరస్కరించినా మారని జగన్

- మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. శనివారం జరిగిన తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశానికి చంద్రబాబు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై ప్రత్యేకంగా చర్చించారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదని, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. తెదేపా కార్యకర్తలు తప్పు చేసినా ఉపేక్షించొద్దని స్పష్టం చేశారు. హోం మంత్రి అనిత మరింత చురుగ్గా పనిచేయాలని, వైకాపా తప్పుడు ప్రచారాన్ని వెంటనే తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు. పోలీసు అధికారులు వెంటనే స్పందించకపోతే సస్పెండ్ చేయడానికైనా వెనుకాడొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఐదేళ్ల వైకాపా పాలనలో గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యంపై అదుపు లేకపోవడం వల్ల రాష్ట్రంలో నేరాల రేటు పెరిగింది. త్వరలోనే పూర్తిగా నియంత్రిస్తాం. తెదేపా హయాంలో శాంతిభద్రతల నిర్వహణ అత్యుత్తమంగా ఉంటుందన్న పేరుంది. దాన్ని దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా సహించను. మతఘర్షణలు, ఫ్యాక్షన్, నక్సలిజం, రౌడీయిజాన్ని నియంత్రించిన చరిత్ర మనది. మనపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి' అని పేర్కొన్నారు.

### అసెంబ్లీ ఎగ్గొట్టేందుకు ఢిల్లీ డ్రామా

జగన్ ఫేక్ పాలిటిక్స్‌ను నమ్ముకున్నారని, తెదేపా హింసా రాజకీయాలకు పాల్పడుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. 'పల్నాడు జిల్లా వినుకొండలో వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు జగన్ రాజకీయ రంగు పులుముతున్నారు. హతుడికి, నిందితుడికి మధ్య వ్యక్తిగత గొడవలున్నాయని వైకాపా నాయకులే అంగీకరించారు. పోలీసుల విచారణలోనూ అదే స్పష్టమైంది. అయినా వైకాపా నీచ రాజకీయాలు చేస్తోంది' అని ధ్వజమెత్తారు. శాసనసభ సమావేశాలకు హాజరవకుండా ఉండేందుకే దిల్లీలో ధర్నా పేరుతో ఆయన డ్రామా చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారంతో జగన్ మళ్లీ ప్రజల్ని మోసం చేయాలని చూస్తున్నారు. వాళ్ల కుట్రల్ని సాగనివ్వం. వినుకొండ హత్య అత్యంత కిరాతకం. నిందితుల్ని వదిలేది లేదు. ఎవరు హింసాకాండకు పాల్పడ్డా కఠినంగా శిక్షిస్తాం. తప్పు చేస్తే తప్పించుకోలేమన్న భయం కల్పిస్తాం. శాంతిభద్రతల కంటే నాకేదీ ముఖ్యం కాదు' అని స్పష్టం చేశారు.

### కక్ష తీర్చుకోవాలనుకోవద్దు

తెదేపా నాయకులు, కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు దూరంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వంలో మనపై తప్పుడు కేసులు పెట్టారు. జైళ్లకు పంపారు. అందరిలో కసి, కోపం ఉన్నాయి. దానికి కక్ష తీర్చుకోవాలనుకోవద్దు' అని హితవు పలికారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా చూడాలన్నారు. 'దాడులకు పాల్పడితే ఎవరినైనా వదిలేది లేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే అంగీకరించను. రాష్ట్రంలో హింస అన్నదే కనిపించకూడదు. ప్రభుత్వం మారింది.. తీరు మార్చుకోకపోతే కష్టమని రౌడీలు, నేరస్తుల్ని హెచ్చరిస్తున్నాను. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే తీవ్ర చర్యలుంటాయి. నేరం చేయాలంటేనే భయపడేలా చేస్తాం' అని ఆయన హెచ్చరించారు.

# 25న తెలంగాణ కేబినెట్ భేటీ

తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 25న 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపె ట్టనుంది. 25న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై ప్రతిపాదనలపై చర్చించి బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది. బడ్జెట్‌ను వాస్తవిక అంచనాలతో రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక శాఖకు సూచించింది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా ఎంతమేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంతమేరకు కేటాయింపులతో రూపొందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వంద శాతం వ్యయం చేయలేదని, ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలా రూపకల్పన చేయాలని సూచించింది.గత పదేళ్లలో 2019-20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5 శాతం వ్యయమైనట్లు శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది రాష్ట్ర ఆదాయ, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడుతోంది.

# పవన్ చాలా జాగ్రత్తగా ఉండాలి... కేంద్ర నిఘా సంస్థల హెచ్చరిక!

- మొదటి పేజీ తరువాయి

పవన్ ను టార్గెట్ చేసిన ఆ గ్రూపులు ఎవరివి అనేది ఇప్పుడే చెప్పలేమని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పవన్ కల్యాణ్ తన భద్రత పట్ల గట్టి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపాయి. కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో, పవన్ కల్యాణ్ జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ఎన్డీయే కూటమిలో కీలక నేతగా ఉండడం, ప్రధాని నరేంద్ర మోదీకి గట్టి మద్దతుదారు కావడంతో, ఆయనను మావోయిస్టులు లక్ష్యంగా చేసుకున్నారని కొన్ని వార్తలు వస్తున్నాయి. వీటిలో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

# 1.50 లక్షల కోట్లతో మూసీ అభివృద్ధి .. టూరిజం హబ్ గా హైదరాబాద్

హైదరాబాద్: విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇవాళ గోపన్ పల్లి ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ ఎడ్డి ప్రారంభించారు. జెండా ఊపి ఫ్లై ఓవర్ పైకి ఉమెన్ బైకర్ ను అనుమతించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మూసీ రివర్ డెవలప్మెంట్ కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. మూసీ అంటే ముక్కు మూసుకొనే పరిస్థితి ఉందని, వచ్చే ఐదేండ్లలో ప్రపంచ స్థాయి పర్యాటకులు వచ్చి దర్శించుకునేలా చేస్తామని చెప్పారు. ఇందుకోసం మూసీ అభివృద్ధి బాధ్యతను తానే తీసుకున్నానని అన్నారు. వచ్చే ఐదేండ్లలో 1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీ నదిని లండన్ లోని థేమ్స్ రివర్ లా అభివృద్ధి చేయబోతున్నామని చెప్పారు. మూసీ అభివృద్ధిని చూడగానే ప్రజాప్రభుత్వం గుర్తుకు వచ్చేలా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణకు వచ్చే ఆదాయంలో 65 శాతం జంటనగరాలదేనని అన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన వారిని అక్కున చేర్చుకుంటున్నామని చెప్పారు. ఐటీ, ఫార్మా రంగం అభివృద్ధి వల్ల ఇక్కడ భూముల ధరలు భారీగా పెరిగాయన్నారు. గోపన్ పల్లిలో ఎకరం వంద కోట్ల రూపాయలు పలుకుతోందని చెప్పారు. హైదరాబాద్ కు ఎవరొచ్చిన ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డపై మరో కమిటీ ఎందుకు వేశారు?

హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీ తాత్కాలిక మరమ్మతులు, పరీక్షలకు సంబంధించి తమ సిఫార్సుల ప్రకారం కాకుండా మరో నిపుణుల కమిటీని వేసి గ్రౌటింగ్ చేయడమేంటని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులను నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ ప్రశ్నించినట్లు తెలిసింది. తాము సూచించని ప్లింత్ శ్లాబ్ గ్రౌటింగ్‌ను ఎలా చేస్తారని... దీనివల్ల జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షల ఫలితాలు సరిగా వచ్చే అవకాశం లేదని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేసినట్లుగా ఉందని నిపుణుల కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ వ్యాఖ్యానించగా, కమిటీలపై కమిటీలు వేయడమేంటని, ఇలాగైతే పనులు ముందుకెలా వెళ్తాయని ఎన్‌డీఎస్‌ఏ ఛైర్మన్ అనిల్ జైన్ అన్నట్లు తెలిసింది. సంబంధిత వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...

### సిఫార్సులపై సమగ్ర చర్చ

కాళేశ్వరం ప్రాజెక్టులో తాము చేసిన సూచనల మేరకు ఇప్పటివరకు జరిగిన పనులు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ... శనివారం తెలంగాణ నీటిపారుదల శాఖ బృందంతో దిల్లీలో సమావేశమైంది. ఎన్‌డీఎస్‌ఏ ఛైర్మన్, నిపుణుల కమిటీ ఛైర్మన్, ఇతర సభ్యులు... రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, రాష్ట్ర డ్యాం సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ నాగేందర్‌రావు, కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇప్పటివరకు చేసిన పనులపై నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ప్రజంటేషన్ ఇచ్చారు. ఎన్‌డీఎస్‌ఏ చెప్పిన పనుల్లో పూర్తయిన, ఇంకా చేయాల్సిన వాటిని వివరించారు. అయితే తమ కమిటీకి సమాంతరంగా మరో కమిటీ వేసి, తాము సిఫార్సు చేయని పనులను చేయడమేంటని నిపుణుల కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ప్రశ్నించారు. కాళేశ్వరంపై న్యాయవిచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్‌కు సాంకేతికంగా సాయపడేందుకు నిపుణుల కమిటీని మే 22న ఏర్పాటు చేశారు. ఈఎన్సీ(జనరల్) ఛైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో ఐఐటీ, ఎన్‌ఐటీకి చెందిన నిపుణులున్నారు. ఈ కమిటీ జూన్ ఒకటిన బ్యారేజీలను పరిశీలించి తొమ్మిది పనులు చేయాలని సూచించింది. ఆయా సిఫార్సులను కమిటీ కన్వీనర్... సంబంధిత ఇంజినీర్లకు పంపి అమలు చేయాలని కోరారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏ సిఫార్సుల మేరకు పనులు చేస్తామని చెబుతుండగా, మరో కమిటీ సిఫార్సులను అమలు చేయడంపై ప్రశ్నించడంతోపాటు దీనివల్ల జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షల ఫలితాలు సరిగా వచ్చే అవకాశం లేదని ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ పేర్కొన్నట్లు తెలిసింది.

# వరద ముంపు

- మొదటి పేజీ తరువాయి

జిల్లాల్లోని వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అంచనా. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో యువకుడు నీటమునిగి మరణించాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒకరు, కృష్ణా జిల్లాలో మరొకరు ఇళ్లు కూలి దుర్మరణం చెందారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జి.మాడుగులలో ఇంటిగోడ కూలి ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డారు. హుకుంపేటలో పాఠశాల భవనంపై చెట్టు కూలింది. పాఠశాలలకు ముందే సెలవు ప్రకటించడంతో ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రానికి ధవళేశ్వరం వద్ద 4.09 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉందని.. సోమవారం ఉదయానికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా నదిలో జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరిగింది. పులిచింతల, ప్రకాశం బ్యారేజీలకు నీటి ప్రవాహం కొనసాగుతోంది.తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోనే 195 గ్రామాలపై వరద ప్రభావం అధికంగా ఉందని.. అధికారులు అంచనా వేశారు. 25 పశువులు కొట్టుకుపోవడంతోపాటు పదుల సంఖ్యలో గృహాలు దెబ్బతిన్నాయి. రెండు జిల్లాల్లో 3 చోట్ల పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి 776 మందిని తరలించారు. 600 కి.మీ. పైగా రోడ్లు దెబ్బతిన్నాయి. 250పైగా విద్యుత్తు స్తంభాలు నేలవాలాయి. 11కేవీ ఫీడర్లు 26 చోట్ల, 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మూడు దెబ్బతిన్నాయి.

## పెంట్లవెల్లి బ్రిడ్జ్ నిర్మానం లో నాణ్యత పాటించాలి

- అధికారుల పర్యవేక్షణతో నిర్మాణం చేపట్టాలి
- రాత్రి వేళలో నిర్మాణ పనులు చేపట్టరాదు
- తక్షణమే కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి
- డి ఈశ్వర్ సిపిఎం జిల్లా నాయకులు డిమాండ్



**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారి కొల్లాపూర్ ఏఈ రవి కి సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈశ్వర్ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి ఏ ఈ, పెంట్లవెల్లి చెరువు దగ్గర జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం పనుల్లో నాసిరకం ఇసుక , చెరుపై మొరంతో కలిపి నిర్మాణ పనులు చేయడం జరుగుతుంది. దీనిపైన వెంటనే అధికారులు చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిర్మాణం పనులు రాత్రి వేళలో జరుగుతున్న పనులు ఆపాలి ఉదయం వేళలో పనులు జరగాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఏఈ కి తెలిపారు మండలంలోని చెరువు కట్ట పైన బ్రిడ్జి నిర్మాణం పనులు నాణ్యత లేకపోతే భారీ వర్షాలకు కూలి ప్రమాదం ఉంటది కాబట్టి అధికారులు వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మృత్య శాఖ సొసైటీ స్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక బ్లాక్ అధ్యక్షుడు



**చేగుంట జులై 20 సీకే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**తెలంగాణ రాష్ట్ర మత్స్య సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ మెట్టు సాయికుమార్ గారిని సన్మానించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ మెట్టు సాయికుమార్ గారిని శాలువాతో సత్కరించి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్,దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, అక్బర్ పేట భూంపల్లి ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో పంజా నరేష్, అక్కపల్లి పరమేష్ గౌడ్, వేల్పుల యాదగిరి ముదిరాజ్, జంగి బిక్షపతి, షేర్ పల్లి స్వామి, అన్నబోయిన ప్రభాకర్, పిట్ల భూపతి, నీల నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గిరిజన క్రీడాకారునికి ఆర్థికంగా తోడ్పడగలరు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,**

ములుగు జిల్లా, వాజేడు మండలం, ఇప్పగూడెం కు చెందిన మోడెం వంశీ పొట్టకూటి కోసం కూలీ చేసుకుంటూ 2016 లో జామాయిల్ నర్సరీలో పనికి చేరిన, అతనిలోని ప్రతిభను గుర్తించిన భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ మరియు సహాయ సహకారాలతో నేడు అంతర్జాతీయ స్థాయికి వెళ్లి జూనియర్ విభాగంలో యూరప్ ఖండం లోని మాల్టా దేశం లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అందుకుగాను పోటీలకు ఎంపికైన ప్రతి అభ్యర్థి రాను పోను విమానయాన, వసతి, భోజనం ఖర్చులకు 2,10,000 రూపాయలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంటుంది. ఇతని ప్రతిభను గుర్తించిన ఐటీడీఏ పీవో బి రాహుల్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇంకా 1,10,000 ఫీజు రూపేనా చెల్లించవలసి ఉండగా అభ్యర్థి యొక్క వీసా మరియు, అతని ఖర్చుల నిమిత్తం 40,000 రూపాయల కూడా కలుపుకొని 1,50,000 రూపాయలు అవసరం ఉన్నది. జామాయిల్ నర్సరీలో దినసరి కూలీ నుండి యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్తున్న మన గిరిజన ముద్దుబిడ్డ అయిన మోడెం వంశీని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, స్వచ్ఛంద సంస్థలు, క్రీడాభిమానులు, ప్రవాస భారతీయులు, పట్టణ ప్రముఖులు ఆదుకొని అతనికి విరాళాలు ఇచ్చి మన భద్రాద్రి జిల్లా మరియు, భద్రాచలం పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే అవకాశాన్ని కల్పించవలసిందిగా భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున మీ అందరినీ కోరుకుంటున్నాము. మోడెం వంశీ ఫోన్ పే అండ్ గూగుల్ పే నెంబరు 8074581584 కు మీ సహాయ సహకారాలు అందించగలరు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ ఆర్థోపెడిక్ డాక్టర్ గురు తేజ,తాండ్ర నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి చిత్రపటానికి పలాభిషేకం అక్బర్ పేట భూంపల్లి లో





**చేగుంట జులై 20 సీకే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు.ఈ రోజు అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ పెద్ద పండగ వాతావరణం లో రైతులు జరుపుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో మే ఆరో తారీకు 2022లో శ్రీ రాహుల్ గాంధీ గారు తెలంగాణ రైతాంగానికి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని అలాగే తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రణంగంలో శ్రీమతి సోనియా గాంధీ గారు 6 గ్యారంటీలో భాగంగా రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఏడు నెలల కాలంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కేంద్రంలోని మన్మోహన్ సింగ్ సర్కారుకు దక్కిందని నేడు తిరిగి భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ చరిత్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు, కేబినెట్ కు మరియు కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తానని 2014లో వాగ్దానం చేసి నాలుగు విడతలుగా 12000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అలాగే 2018లో మళ్లీ రుణమాఫీ చేస్తానని ఎలక్షన్ వస్తుందని 2023లో రుణమాఫీ గురించి 9000 కోట్లు మాఫీ చేసి కొంతమంది రైతులకే వర్తింపజేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తోటి ఏర్పడితే రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయల్లో అప్పుల ఊబిలో నెట్టిన ఏడు నెలల లోపు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన చరిత్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ క్యాబినెట్ కు దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్, మాజీ సర్పంచ్ మధు, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు చాట్లపల్లి బాల గౌడ్, కోనపురం బాలు యాదవ్, మండల నరసింహులు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమట మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కోరంద రవీందర్ రెడ్డి, బాత్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, షేర్ పల్లి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## జటప్రోలు ప్రైమరీ స్కూల్లో (పేట) మధ్యాహ్న భోజన సమస్య





- స్కూల్ పేరెంట్స్ మీటింగ్ లో సమస్యలు వెల్లడి
- ముందుకు రాని గ్రామ మహిళా సంఘాలు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
- తక్షణమే మండల విద్యాధికారి చర్యలు తీసుకోవాలి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్ (పేట) లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఉన్న సమస్యలపై, పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై పాఠశాల హెడ్మాస్టర్ రామ చంద్రయ్య కు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తో తెలుపుకున్నారు ప్రధానోపాధ్యాయులు కూడా తల్లిదండ్రుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల సమస్యలు లేకుండా చేస్తామని సానుకూలంగా స్పందించారు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమస్య ఉందని వెలుగులోకి తీసుకొచ్చారు వంటలు చేయడానికి మహిళా సంఘం వాళ్లు ముందుకు రావడంలేదని దాదాపుగా ఇప్పటివరకు మధ్యాహ్నం భోజనం లేక విద్యార్థులు ఎన్నోసార్లు ఇబ్బందులకు గురి అయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుకున్నారు అలాగే విద్యార్థులకు చక్కని విద్యను అందించాలని పాఠశాలలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పాఠశాలలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్థానిక మండల ఎంఈఓ కి పాఠశాల సమస్యలను తెలిపి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడగలరని వారు ప్రధానోపాధ్యాయుల వారికి తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జయమ్మ ,శ్రీవాణి ,సాయి మాత, సి ఆర్ పి గోపాల్, ఛైర్మెన్ ఇందిరమ్మ , హై స్కూల్ చైర్మన్ శంకరమ్మ మహిళా సంఘం బుక్ కీపర్ లు మాధవి, ఆశన్న, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు

## వడియారం హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**చేగుంట జులై 20 సీకే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )** చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్.ఎం. సిద్ధిరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు భాగస్వామ్యం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత మరియు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దొరికిన పర్సును అప్పగించి నిజాయితీ చాటిన జర్నలిస్ట్.




**చిత్తూరు జిల్లా ,పలమనేరు నియోజకవర్గం జూలై 20 సి కే న్యూస్:** పలమనేరు నియోజకవర్గం కొలమాసన పల్లికి చెందిన గజేంద్ర జర్నలిస్ట్ గా పని చేస్తున్నాడు.

గజేంద్రకు శనివారం నాడు, కొలమాసన పల్లిలో ఓ పర్సు రోడ్డుపై పడి ఉండడం గమనించి, తెరిచి చూడగా అందులో సుమారు 3500 నగదు, పలు ఐడి కార్డులు ఉండడంతో, వెంటనే సామాజిక మాధ్యమాల్లో ఈ విషయాన్ని తెలియపరిచాడు. విషయం పర్సు పోగొట్టుకున్న ఎస్ సునీల్ కు తెలియడంతో జర్నలిస్టు గజేంద్రను సంప్రదించి, పలమనేరు పోలీస్ స్టేషన్ వద్ద తన పర్సును తీసుకుని కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సమాజంలో రోడ్డుపై ఏదైనా కనిపిస్తే జేబుల్లో వేసుకుని వెళ్లిపోయే పరిస్థితుల్లో ఉన్నారు. అలాంటిది నిజాయితీగా బాధితుడికి పర్స్ ను అప్పగించడంతో, పలువురు గజేంద్రను అభినందించారు.

## సహచరుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామ పంచాయతీ యూనియన్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 20:** మఠంపల్లి మండలం పెదవీడు గ్రామం పెదవీడు గ్రామపంచాయతీ సిబ్బంది రెడపంగు యేసు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. శనివారం దిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది యూనియన్ తరుపున పరామర్శించి యేసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఏసు భార్య వెంకటమ్మ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 5,000 రూపాయలు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా సిఐటియు మండల అధ్యక్షుడు భూక్య సైదా ఉపాధ్యక్షుడు అంజయ్య మండల మాజీ అధ్యక్షుడు ఇంటి రవి మాజీ మండల కార్యదర్శి



మైసయ్య గురువారెడ్డి లక్ష్మణ్ బిక్షం పాండు నాగలక్ష్మి కోటేశ్వరి జయరాజ్ వెంకటయ్య జోసఫ్ భారతమ్మ సుదర్శన్ సామ్రాజ్యం తదితర గ్రామపంచాయతీ సిబ్బందులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20:**

భద్రాచలంలోని గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలోనీ సమస్యలు తెలియజేయడానికి ఐటీడీఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2024 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురి అయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని అలాగే గ్రామాలలోని ఎవరైనా ప్రజలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, మరియు 7981219425 వరదల కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానివి అలవి గాని హామీలు అమలు చేయని సంక్షేమ పథకాలు







- రాష్టాన్ని పాలించే హక్కు కాంగ్రెస్ కోల్పోయింది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ సంబరాలు మానేయాలి
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 20** కాంగ్రెస్ ప్రభుత్వానివి అలవికాని హామీలు అమలు చేయని సంక్షేమ పథకాలని రాష్ట్రాన్ని పాలించే హక్కు కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ సంబరాలు మానేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త స్వేరో సభ్యురాలు నిర్మల వాళ్ళ అన్న మాజీ వార్డు మెంబర్ రెడపంగు జయరాజ్ వారి తండ్రి యేసు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం వారి స్వగృహంలో ప్రార్థన కూడిక కార్యక్రమంలో పాల్గొని ఏసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి వారికి అండగా ఉంటానని అన్నారు. అనంతరం అదే గ్రామంలోని రెడపంగు సోమరాజు ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు. అనంతరం సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య తో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంఘం పాఠశాల కార్యదర్శిగా మొట్టమొదటిగా ఆనాడు మఠంపల్లి రెసిడెన్షియల్ పాఠశాలకు రావడం జరిగిందని అటు తర్వాత బహుజన సమాజ్ పార్టీ తరఫున హుజూర్నగర్ నియోజకవర్గంలో పలు గ్రామాలలో పార్టీ కార్యక్రమాలపై ప్రచారంలో పర్యటించడం జరిగిందని ఇప్పుడు మా పార్టీ కార్యకర్త అయిన నిర్మల స్వేరో వారి తండ్రి మరణం దశదిన ప్రార్థన కూడిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చానని ఇక కాంగ్రెస్ పార్టీ గురించి వారు చేసిన పనుల గురించి చెప్పాలంటే రాష్ట్రంలోనే కాదు హుజూర్నగర్ ప్రాంతంలో రైతు రుణమాఫీ అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ సంబరాలు జరుపుతున్నారని రైతులకు మనస్పూర్తిగా రుణమాఫీ చేయలేక కల్లబొల్లి మాటలతో రాష్ట్ర పాలన చేస్తున్నారని రైతులకు మేలు జరిగిందంటే అది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే జరిగిందని 31 వేల కోట్ల రూపాయల రెండు దఫాలుగా రుణమాఫీ ఇవ్వడం జరిగిందని రేవంత్ రెడ్డి 6 వేలు కోట్ల రుణమాఫీ చేసి గ్రామ గ్రామాన పాలాభిషేకాలు సంబరాలు జరుపుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి పది సంవత్సరాలలో ఎన్ని సంబరాలు చేసుకోవాలని 50 వేల కోట్ల రూపాయల రైతుబంధు ఇచ్చిందని బ్యాంకు వాళ్లు ఏమన్నారు అంటే రైతులు బ్యాంకులో నాలుగు లక్షల అప్పు తీసుకుంటే ముందుగా రెండు లక్షల చెల్లిస్తేనే మిగతా రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని లేకపోతే అది సాధ్యం కాదని రైతులను బ్యాంకర్లు నానా ఇబ్బందులు పెడుతున్నారని అదేవిధంగా రాష్ట్రంలో రేషన్ కార్డు లేక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని రేషన్ కార్డుల జాడ లేదని త్వరలో రేషన్ కార్డులు ఇస్తున్నామని పలుమార్లు మంత్రులు పత్రికా పరంగా మాట్లాడటం తప్ప ఇంతవరకు ఇచ్చింది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల గారడి చేసి ప్రజలను మోసం చేసిందని కర్ణాటక ప్రభుత్వం మొదట ఫ్రీ బస్ అని చెప్పి ఇప్పుడు చేతులెత్తేసిందని అలవి గాని ఆ హామీలు అమలు చేయని సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని కేసీఆర్ ను విమర్శించిన రేవంత్ రెడ్డి ఈరోజు ఆయన పరిస్థితి ఏంటని అన్నారు నిరుద్యోగులకు గ్రూప్-2 గ్రూప్ 3 పోస్టులను పోస్ట్ చేయడం ఏంటని నిరుద్యోగులు రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాలని దాంట్లో పక్షపాతం లేకుండా అందరికీ న్యాయం జరిగేలా చేయాలని విడతల వారిగా ఇస్తామని 10 లక్షల మందికి ఇచ్చి పాలాభిషేకాలు చేయించుకోవడం విడ్డూరంగా ఉందని ఇక బిఆర్ఎస్ పార్టీ విషయంలో ఎంతమంది నాయకులు పార్టీ మారిన కార్యకర్తలు మాత్రం కేసీఆర్ వెంటే ఉన్నారని ఎవరు అధైర్య పడవద్దు అని నిరాశ చెందాల్సిన అవసరం లేదని రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం మరల రాబోతుందని కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని అదేవిధంగా మేడిగడ్డ ప్రాజెక్టు కృంగిపోయిందని డ్యాం క్రాకులు ఇచ్చిందని పగుళ్లు వచ్చాయని నానా మాటలు టీవీలలో పత్రికలలో విమర్శలు చేశారని ఇప్పుడు ప్రాజెక్టులో నీరు నిండుకుండలా ఉన్నాయని డ్యాం ఇంతవరకు ఎటువంటి లీకులు గాని బయటికి రాలేదని అలాంటి లీకులే ఉంటే డ్యామ్ నిండుకుండలా నీరు ఉండేదా అని ఇప్పటికైనా కెసిఆర్ పై విమర్శలు మానేసి ప్రజలకు ఏమి కావాలో వాటిపై దృష్టి సారించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య స్వేరోస్ టీం నాయకులు షాపులు నవీన్ దుర్గయ్య రమేష్ నాగమణి టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి కుందూరు వెంకటరెడ్డి మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్,నరేందర్, సురేష్ ఆరాల నాగరాజు పోత బత్తిన శ్రీనివాస్ నాగబాబు చిలక దేవబిక్షం చాట్ల రామకృష్ణ రెడపొంగు చిన్న వెంకటి టిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి బేత శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఓసి-2 ప్రమాద మృతులకు మణుగూరు ఓసి- 2 కార్మికుల సంతాపం.

- సింగరేణిలో ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలి.
- మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలి నాయకుల డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,**గోదావరిఖని ఆర్ జీ -3 పరిధిలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఓసిపి -2 లో పంపు మరమ్మత్తులు నిర్వహిస్తున్న వారిపై ప్రమాదవశాత్తు ఆకస్మికంగా ఓబి బెంచ్ కూలి ఇరువురు కార్మికులు ఉప్పు వెంకటేశ్వర్లు వయస్సు 58 సంవత్సరాలు (ఫిట్టర్), గాదే విద్యాసాగర్ వయస్సు 50 సంవత్సరాలు (జనరల్ మజ్దూర్) ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై మణుగూరు ఏరియా కార్మిక సంఘాల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు, ప్రమాదానికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు, శనివారం ఉదయం మణుగూరు ఓసి-2 లో మృతులకు సంతాప సూచకంగా జరిగిన సంతాప సభలో పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు, కార్మికులు విధి నిర్వహణలో పొరపాటు చేస్తే ఎల్లో కార్డని రెడ్ కార్డ్ అని కార్మికులపై ఆంక్షల విధిస్తూ వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్న సింగరేణి సేఫ్టీ విభాగం అధికారులు ఓసి-2 లో ఓబి బెంచికూలి ఇరువురు కార్మికులు దుర్మరణం పాలైన ప్రమాద సంఘటనపై ఎవరిని బాధ్యుల్ని చేస్తారో చెప్పాలని వారు అధికారులను నిలదీశారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రమాదాలకు కార్మికుల్ని దోషులను చేసి క్రమశిక్షణ చర్యల బోనులో నిలబెట్టే ప్రయత్నాలు కాకుండా సింగరేణిలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రక్షణ విభాగం కఠినంగా వ్యవహరిస్తూనే రక్షణతో కూడిన ఉత్పత్తికి సమిష్టిగా పాటు పడితేనే ఉత్పత్తి లక్ష్యాలు సాధించగలమని అది మాత్రమే సింగరేణి సంస్థకు ఉద్యోగులకు శ్రీరామరక్ష అని అన్నారు, డిడిఎంఎస్ అధికారులు కూడా ప్రమాదం జరిగిన తర్వాత క్రమశిక్షణ కొరడా ఝులిపించటమే పనిగా పెట్టుకోకుండా ముందుగా గనులను వివిధ డిపార్ట్మెంట్ ను సందర్శించి ప్రమాదాల నివారణకు తగు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉందని వారు అభిప్రాయపడ్డారు, అనంతరం ప్రమాద సంఘటనలో మృతి చెందిన ఇరువురు కార్మికులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు,వారి కుటుంబాలకు న్యాయం చేయాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని కోరారు, గాయాల పాలైన ఇరువురు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ఈశ్వర్ (ఏఐటీయూసీ) వత్సవాయి కృష్ణంరాజు (ఐ ఎన్ టి యు సి) వి వెంకటరత్నం (సిఐటియు) నాయకులు, కార్మికులు కోడి రెక్కల శ్రీనివాస్, నయమత్ హుస్సేన్,బొర్రా వెంకటేశ్వర్లు, శంకర్,లక్ష్మణ్ రావు, రామ్మూర్తి, గుగులోత్ దశరథ్,సతీష్, భోగా రాయలింగు, మట్టపర్తి నాగరాజు, ఎండి అజ్గర్, భాగం రవి,సిహెచ్ శ్రీనివాస్, శ్రీధర్, రమణ, సుబ్బారావు, వెంకట్రావు, వాసులు, హనుమాన్ బాబు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీతో రైతు కుటుంబలలో సంబరాలు మండల్ జనరల్ సెక్రెటరీ. కొండి శ్రీనివాస్



**చేగుంట జిల్లా 20 సీ కే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి కి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తున్నందుకు . వారికి కృతజ్ఞతలు తెలుపుతూ. చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ .కొండి శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి విడతగా 1.00.000 రూపాయలు రుణమాఫీ రెండో విడతగా 1,50,000 రుణమాఫీ మూడో విడతగా 2 లక్షల రుణమాఫీతో చేయడం జరుగుతుందనీ. ఆనందం వ్యక్తం చేశారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన .8 నెలల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు కాంగ్రెస్ పార్టీకి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 15 లోపు మొత్తం రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కమిటీ. మండల బీసీ సెల్ అధ్యక్షుడు .ఎస్సీ సెల్ అధ్యక్షుడు. కిసాన్ సెల్. అధ్యక్షుడు. ఫిషర్మన్ అధ్యక్షుడు .మైనార్టీ సెల్ అధ్యక్షుడు మండల యూత్ అధ్యక్షుడు. సేవాదళ్ అధ్యక్షుడు. సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన శ్రీ వినాయక పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు...



**సి కే న్యూస్ జులై 20:**మనతోటి కార్మికుడు జేరిపోతుల మల్లేష్ కొద్ది రోజుల క్రితం మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి శ్రీ వినాయక పెయింటర్స్ అసోసియేషన్ తరపున మా వంతు ఆర్థిక సహాయం అక్షరాల 16 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ ఆర్థిక సహాయానికి స్పందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ వినాయక పెయింటర్ అసోసియేషన్ గ్రూప్ సభ్యులు

కరకల రమేష్ మాటూరు బర్రె శ్రీనివాస్ ఆంజనేయులు గోపి శివకుమార్ సిరిపంగా నాగరాజు బర్రె పాండు గోపి రాజు దర్గాయి శ్యామ్ బందెల బిక్షపతి పాశం నరేష్ కాశపాక మహేష్ పాల్గొనడం జరిగింది..

## నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి.

- అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు.
- క్షేత్ర స్థాయిలో అధికారయంత్రాంగం పనిచేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- వర్షాలు, వరదలపై జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,**కొత్తగూడెం : వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వర్షాలు, వరదలపై శనివారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, మున్సిపల్ శాఖా, పంచాయతి రాజ్ శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంబాలు, వైర్లు నేల కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలని సూచించారు. వర్షాల కారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తదాచుకు నేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాలపాలు కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండులతో సమావేశాలు నిర్వహిచి పరిశుభ్రతపై అవగాహనా కల్పించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి జరుగుతున్న పనులను వెంగవంతగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో ఆత్యవసరంగా కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారుల కు అందించాలని, నిధుల మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, సమస్యలను అధిగమించ గలుగుతాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, డిఎస్పీ రెహమాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ ఎస్ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యుత్శాఖ డిఈ నందయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా కోర్టులో సోలార్ పవర్ ఎనర్జీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం సోలార్ పవర్ ఎనర్జీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, న్యాయమూర్తులు కే. సాయి శ్రీ, వి. శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, ది కొండ రవి, రామకృష్ణ మీనా కుమారి, ప్రమీల,మరియు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో అక్షరాభ్యాసం



**సీకే న్యూస్ వేములపల్లి జూలై 20 :** శనివారం వేములపల్లి మండలం బుగ్గభాయ్ గూడెం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా గ్రామంలోని చిన్న పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు అదేవిధంగా బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారం అలవాట్లపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ,హాజర్,సూపర్ వైజర్ సునీత,ఎన్ఎం శైలజ, అంగన్ వాడి టీచర్స్ రోజా, పద్మ తల్లులు భవాని చంద్రకళ సౌజన్య అనిత లక్ష్మి శివారని పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం నూతన పథక ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి రా పూలే ప్రజా భవన్ లో శనివారం సింగరేణి సంస్థ సౌజన్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం అను నూతన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.. ఈ పథకం సివిల్స్ సాధించాలనుకునే తెలంగాణ యువతకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారకూడదని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించినారు.. ఈ నూతన పథక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



సి కే న్యూస్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.
- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు ,వరదల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచించారు. చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని. రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరావాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పత్రికా ప్రకటనలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.....





- గర్భిణీ స్త్రీల సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి...
- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

సి కే న్యూస్ (సంపత్) జులై 20: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గర్భిణీ స్త్రీల సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే వైద్యాధికారులకు సూచించారు. శనివారం నాడు బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కార్యాలయ విధులకు గైరు హాజరైన సీనియర్ అసిస్టెంట్ పట్ల చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని డ్రగ్ స్టోర్ ను, మందుల వివరాలను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని మందులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. జ్వరాలు వచ్చిన వారి పట్ల ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని, ఆశ, ఏఎన్ఎం సిబ్బంది తరచూ సందర్శించి వారి వైద్యం అందించాలని, గర్భిణీ స్త్రీల సేవలను పెంచుకోవాలని, వారి హెల్త్ డాటా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మాతా శిశు ఆరోగ్యం ముఖ్యమని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం 70 శాతం పూర్తి అయినందున మిగతా పనులను వెంటనే పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. వెంట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ఉన్నారు.



## ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు ప్రజలకు అందిస్తుంది కాంగ్రెస్ పార్టీ.



- 1 కోటి 46 లక్షలు రూపాయలు విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం, పెనుబల్లి మండలం, కల్లూరు మండలం,తల్లాడ మండలం సత్తుపల్లి పట్టణం లోని గ్రామాల వారిగా 393 మంది లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో 1 కోటి 46 లక్షలు రూపాయలు విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా లబ్ధిదారులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అందజేసినారు..

తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాం లోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు ప్రజలకు అందిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం లోని 393 మంది లబ్ధిదారులకు ఒకే సారి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పార పట్టి రోడ్డుపై గుంటలు పూడ్చిన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య..

సీ కే న్యూస్ :

- అకాల వర్షాలకు రోడ్డుపై పడిన గుంటలను కంకర్తో స్వయంగా పూడుస్తున్న ఎస్ఐ సంధ్య..
- కొద్దిసేపటి క్రితం మధిర -విజయవాడ రహదారి పెట్రోల్ బంక్ ఎదురుగా గుంటలో పడి గాయపడిన వ్యక్తి..
- ఈ వార్త సోషల్ మీడియాలో చూసిన టౌన్ ఎస్ఐ సంధ్య వెంటనే కంకర తెప్పించి గుంతలను స్వయంగా దగ్గరుండి పూడిపిస్తున్న వైనం..
- ప్రజల రాకపోకలకు లిఆటంకంగా మారిన గుంతలను మహిళా ఎస్ఐ సంధ్య మానవత్వంతో పారబట్టిగుంటలనుపూడ్చి పలువురికిఆదర్శంగా నిలిచిన వైనం
- అకాల వర్షాలకు ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంటలలో పడి వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మున్సిపాలిటీ వారు పట్టించుకోనప్పటికి మానవత్వంతో ఆలోచించి వెంటనే కంకరలోడ్ ట్రాక్టర్ ను తెప్పించి ఆమె వెంట ఉండి పారాబట్టి రహదారిపై పడిన గుంటలను పూడిపించిన టౌన్ ఎస్ఐ సంధ్య.

గత కొద్ది రోజులుగా మధిర పరిసర ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండటంతో ప్రధాన రహదారులపై గుంతలు పడటం ఆ గుంటల్లో నీరు నిల్వ ఉండటంతో కొంతమందికి ఆ గుంతలు కనిపించక ఆ గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాలు సోషల్



మీడియాలో చూసిన మధిర టౌన్ ఎస్ఐ స్పందించి తన సిబ్బందితో వెంటనే మధిర- విజయవాడ ప్రధాన రహదారులపై పడిన గుంతలను కంకర్తో పూడిపించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన చూసిన స్థానికులు శభాష్ ఎస్ఐ సంధ్య అంటూ పలువురు కొనియాడారు. వారి స్పందించిన తీరును ప్రయాణికులు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## తుపాన్ ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ముజామిల్



చేగుంట జులై 30 సికె న్యూస్ రిపోర్టర్ (కొండి శ్రీనివాస్ )మెదక్ జిల్లా చేగుంట లో మండల్ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజామిల్ మీడియా తో మాట్లాడుతూ వాతావరణ శాఖ వారి సమాచారం ప్రకారం రానున్న రెండు మూడు రోజులలో భారీ వర్షాలు ఉన్నందున మండల ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలను తీగలను, ముట్టుకోకూడదని ఉద్భతంగా ప్రవహిస్తున్న కాలువలు వద్దకు వెళ్లకూడదని, గ్రామాల్లో, పట్టణ కేంద్రంలో ఉండే మ్యాన్ హోల్స్ గుంతల పట్ల జాగ్రత్తగా ఉండాలని అత్యవసర, సమయంలోనే ఇంటి నుండి బయటకు రావాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు, శిఖలావస్థలో ఇళ్లలోఉన్న ప్రజలు ఇలాంటి ఇబ్బందులు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని ఆయన ప్రజలకు కోరారు

## రంగారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం





సి కే న్యూస్ : జిల్లా కార్యవర్గం ఆదేశాలతో ఈరోజు ఎక్స్ ప్రో రేట్ల పట్టిక రిలీజ్ చేయడం జరిగింది

కేశంపేట్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్??

ఈరోజు ఎక్స్ ప్రో పోస్టర్ ని కేశంపేట్ నూతన %ూ×% చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది

జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర మహేష్ శేఖర్ గౌడ్

ఫోటో స్టూడియో రేట్ల పటిక పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఫోటో వీడియో గ్రపర్స్.

కేశంపేట మండలం అధ్యక్షుడు బాలు గౌర అధ్యక్షులు భక్తవత్సలు ప్రధాన కార్యదర్శి రాజు కుటుంబ భరోసా ఇంచార్జ్ ప్రభు,ప్రచార కార్యదర్శి శివలింగం. శ్రీశైలం. రంగనాయక్. సుధాకర్. గిరి. గణేష్. కృష్ణ. శ్రీను. శ్రీనాథ్

ఫోటోగ్రాఫర్లు అందరూ పాల్గొనడం జరిగింది........

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో బ్రూస్లీ 51 వ వర్ధంతి



సి కే న్యూస్ : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో బ్రూస్లీ 51 వ వర్ధంతి సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రూస్లీ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలరాజ్ మాస్టర్,అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ)మాస్టర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ బ్రూస్లీ కాలిఫోర్నియా రాష్ట్రంలోని శాన్ ఫ్రాన్సిస్కోని నగరంలో పుట్టి హాంకాంగ్లో పెరిగాడు. ఇతని అసలు పేరు లీజున్ ఫాన్. తండ్రి లీ హెూయ్ చాన్. తల్లి గ్రేస్ హెూ. జులై 20 -1973, 32 వ సంవత్సరంలో మరణించాడు. యుద్ధ కళలలో నైపుణ్యం సాధించాడు. ఆత్మ రక్షణ కై కుంగ్ ఫు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి,విద్యార్థులు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# రాజ్యాంగంపై జరుగుతున్న దాడి ఇదీ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రాజ్ భవన్ లో గవర్నర్ సిపి రాధాకృష్ణను కలిసిన కేటీఆర్
- కేటిఆర్ వెంట మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



సీ కే న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిబంధనలు యదేచ్ఛగా తుంగలో తొక్కారని రాజ్యాంగ విలువలను నాశనం చేస్తున్నారని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్ర గవర్నర్ ను కలుసుకున్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డితో పాటు మాజీ మంత్రులు తదితరులు హాజరయ్యారు. నిరుద్యోగ యువత, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఇప్పుడు తుంగలో తొక్కారని కేటీఆర్ తెలిపారు. నిరుద్యోగులపై దాడులు కేసులు దాడులు జరుగుతున్నాయి. ఒక భయానక వాతావరణాన్ని హైదరాబాదులో సూచించింది ప్రభుత్వం అని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. మొదటి సంవత్సరంలోని రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది ప్రభుత్వం కానీ గతంలో భర్తీ చేసిన 30000 ఉద్యోగాలు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లు ఉద్యోగాలు మాత్రమేనని తెలిపారు. జాబ్ క్యాలండర్ ఉంటే ఇస్తామని హామీ నిలబెట్టుకోలేదు. సిటీ సెంటర్ లైబ్రరీలో ఉన్న విద్యార్థులను తీసుకొచ్చి అరెస్టులు చేశారు. హెూమ్ శాఖ కార్యదర్శిని పిలిచి మాట్లాడుతానని గవర్నర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వాన్ని అడుగుతానని గవర్నర్ హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ ఖననంపై గవర్నర్ కు ఫిర్యాదు చేశామని, పార్టీ ఫిరాయింపులపై ఆయనకు ఫిర్యాదు చేశామని, పదిమంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుందని

తేదీలతో సహా గవర్నర్ కు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఒక పార్టీ గుర్తు మీద గెలిచి ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి మరో పార్టీ గుర్తుపై ఎంపీగా పోటీ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై గవర్నర్ కు వివరించామని, ఈ రెండు అంశాలపై గవర్నర్ కు సుదీర్ఘంగా తమ అభ్యర్థన వినిపించామని తెలిపారు. ఎన్నికలపై ప్రోటోకాల్ ఉల్లంఘన కూడా జరుగుతుంది. మిమ్మల్ని ఎవ్వరికి కూడా కనీసం నియోజకవర్గాల్లో గౌరవం దక్కడం లేదు. దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలందరినీ ప్రభుత్వ పెద్దలందరినీ కూడా కలుస్తాం. రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ చెబుతున్న మాటలను తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని అవసరమైతే రాష్ట్రపతిని కూడా కలిసి ఈ విషయంపై వివరిస్తామని గవర్నర్ కలిసిన అనంతరం మీడియా తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు..

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానమహోత్సవం



చౌటుప్పల్ సీ కే న్యూస్ :చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ప్రిన్సిపాల్ కూరేళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మానం మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాలలో శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. తోటి ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు బదిలీపై వెళు _న్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ వీడ్కోలు సన్మాన మహోత్సవ కార్యక్రమంలో రజిత,రమాదేవి,మంగమ్మ లకు విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న తమ ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కురెళ్ల శ్రీనివాసరావు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి వారికి వీడ్కోలు పలికారు. అనంతరం నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతోటి, ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఉపాధ్యాయ సేవలను కొనియాడారు.కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ సాంస్కృతికార్యక్రమాలతో ఉపాధ్యాయులకు స్వాగతం,వీడ్కోలు ఘనంగా పలికారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కురెళ్ళ శ్రీనివాస రావు ,మాధవరెడ్డి,రజిత, మంగమ్మ,రమాదేవి, కొత్తగా వచ్చిన ఉపాద్యాయులు అరుణ,పురుషోత్తమ చారి,రమేష్ రెడ్డి, విజయ లక్ష్మి,అనిల్ కుమార్ రెడ్డి,దేవేందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పులిగిల్ల అంగన్వాడి కేంద్రం 3లో సామూహిక అక్షరాభ్యాసం



వలిగొండ సీ కే న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రం 3 లో అంగన్వాడి టీచర్ బంధారపు మంగమ్మ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ మంగమ్మ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు .ఈ సందర్భంగా ఈసీసీఈ డే నిర్వహించి తల్లిదండ్రులకు ప్రీస్కూల్ విద్య ,పూర్వ బాల్యదశ ప్రాముఖ్యత గురించి వివరించారు .అనంతరం మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా చిన్న పిల్లల తల్లులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన వేణుగోపాలస్వామి భూ పరిరక్షణ సమితి సభ్యులు



పెబ్బేర్ సీ కే న్యూస్ :పెబ్బేర్ మండల కేంద్రం నందు ఇటీవల సంత స్థలంపై వెలువడిన కోర్ట్ తీర్పులో గతంలో పూజారులు ఇచ్చిన 12.28 గుంటల భూమికి బదులు గత ప్రభుత్వం మరోదగ్గర స్థలం కేటాయిష్టన్నన భూమి ఇవ్వకపోవడంతో మా భూమి మాకే చెందాలని హైకోర్టు కు అప్పీల్ చేసుకొని తిరిగి వారి భూమి వారికే వచ్చే విదంగా ఉత్తర్వులు పొందారు. వాస్తావానికి మొత్తం 30.19 గుంటల భూమి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానానికి చెందినది. గత ప్రభుత్వం లో ఆ భూమిపై పూజరులకు %ా=జ% ఇప్పించి హక్కులు కల్పించారు, ఇట్టి విషయం పై కమిటి సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి గారిని కలువగా సంత స్థలాన్ని వదిలే ప్రసక్తే లేదు..మొత్తం భూమిని తిరిగి యదా స్థితికి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. వేణుగోపాలస్వామి భూమి పరిరక్షణ సమితి సభ్యులు మరియు సంత సభ్యులు పాల్గొనడం జరిగినది.

# మంత్రి పొంగులేటి చొరవతో కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ
- ఈ విద్యా సంవత్సరం నుండే అందుబాటులోకి
- సోమవారం నుంచి అడ్మిషన్ల ప్రారంభం



సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : బాధ్యతలు స్వీకరించి ఏడాది తిరగకముందే పాలేరు నియోజకవర్గాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనల చేయడం, మున్నేరుకు కరకట్ట నిర్మాణ పనులను ప్రారంభించడం , చెక్ డ్యాంల ఏర్పాటు అదేవిధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పొంగులేటి చొరవ నేపథ్యంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కు ఆదేశాలు ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఏడాది నుంచే కళాశాల అందుబాటులోకి రావాలని ఆ జీవోలో పేర్కొన్నారు. ఈ నెల 22 సోమవారం నుంచి విద్యార్థినీ,విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కూసుమంచిలో కళాశాల ఏర్పాటు పట్ల పాలేరు నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుమ్మడవెల్లి, పెద్ద వాగు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కొత్తగూడెం ఆర్డీవో మధు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు శనివారం వరద ప్రభావిత ప్రాంతాలైన గుమ్మడవెల్లి మరియు పెద్దవాగు పరిసర ప్రాంతాలను కొత్తగూడెం ఆర్డిఓ మధు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వరదల వల్ల దెబ్బతిన్న ఇల్లు మరియు వ్యవసాయ భూముల లో ఇసుక మేటలను పరిశీలించి వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సహాయం అందుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా దెబ్బతిన్న ఇల్లు 44 పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 21 కచ్చా ఇల్లు 3 మరియు పశువుల కొట్టాలు 42 గుర్తించామని తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న గుడి సెలకు 4100 రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న పక్కా గృహాలకు 5200, కచ్చా ఇళ్లకు 3200 మరియు పశువుల కొట్టాలకు 2100 రూపాయలు ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపరిహారం కింద మొత్తం 394700 రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెద వాగు ప్రాజెక్టు వరద బాధితులకు గుమ్మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించి శుక్రవారం మరియు శనివారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో వరద బాధితులకు భోజన ఏర్పాటు చేశామని తెలిపారు. గుమ్మడివల్లిలో ఎన్పీడీసీఎల్ సిబ్బంది ద్వారా విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు.వరద బాధితులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు - మద్దిరాల ఎస్ ఐ మధు నాయుడు

సీకే న్యూస్ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకారణంగా రహదారులన్ని జలమయమయ్యాయి.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యా అవకాశం ఉందని,అత్యవసరమయితే తప్ప బయటకి రావద్దని మద్దిరాల ఎస్ ఐ మధు నాయుడు తెలిపారు.రాబోయే రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.భారీ వర్షాల కారణంగా మండలం లోని వాగులు వంకలు,చెరువులు ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉధృతంగా పొంగిపొర్లుతున్న చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఆపదలో ఉన్నవారు డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు .



# ఆ సీన్స్ చేయకపోతే ఆంటీని చేసేస్తారు



సోనారికా భడోరియా యొక్క ఆహ్లాదకరమైన లుక్స్



సుమారు రెండు దశాబ్ధాల సుదీర్ఘమైన ఇన్నింగ్స్ ని సాగించింది తమన్నా భాటియా. తెలుగు-తమిళం-హిందీ భాషల్లో నటిగా కొనసాగుతోంది. ముంబై టు హైదరాబాద్ తన జర్నీ ఎంతో ఆసక్తికరమైనది. చెన్నై- ముంబై పరిశ్రమల్లోను మిల్కీ వైట్ బ్యూటీ కి బోలెడంత ఫాలోయింగ్ ఉంది. ఇప్పటికీ తెలుగు తమిళ సినీపరిశ్రమలతో తమన్నాకు మంచి అనుబంధం ఉంది. ఇక్కడ అగ్ర హీరోల సరసనా ఆడిపాడుతోంది. నేటితరం నుంచి ఎంతగా పోటీ ఉన్నా కానీ సీనియర్ హీరోలకు తమన్నా యాప్ట్ కావడంతో వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ఇప్పటికిప్పుడు మెగాస్టార్ చిరంజీవి.. సూపర్ స్టార్ రజనీకాంత్ ల సరసన నటించిన సినిమాలు రిలీజ్ లకు రెడీ అవుతుండగా ఈ రెండిటిలో నటించిన తమన్నా స్పెషల్ ట్రీట్ గురించి యూత్ లో చర్చ సాగుతోంది. తమన్నా నటించిన జైలర్ - భోళాశంకర్ చిత్రాలకు ప్రచారం స్పీడందుకుంది. తాజాగా మీడియా సమావేశంలో తమన్నా ఘాటైన ఇంటిమేట్ సన్నివేశాల గురించి మాట్లాడింది. హీరోలతో ఘాటైన సన్నివేశాలలో నటించడం గురించి మాట్లాడుతూ కొత్త తరాన్ని లక్ష్యం చేసుకుని అలాంటి సీన్స్ చేస్తామని తెలిపింది. వారిని మెప్పించడానికి అంచనాలకు తగ్గట్టుగా ఇంటిమేట్ సీన్స్ చేయడానికి ఒప్పుకోవాలని తమన్నా అన్నారు. ఒకవేళ తాను అలాంటి సన్నివేశాల్లో నటించడానికి అంగీకరించకపోతే దర్శకనిర్మాతలు తనను యువ హీరోల పక్కన చెల్లెలు లేదా ఆంటీ పాత్రలకు ఎంపిక చేస్తారని కూడా చెప్పింది. ఇటీవల తమన్నా వరుసగా వెబ్ సిరీస్ లకు సంతకాలు చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ వర్మతో కలిసి ఘాటైన శృంగార సన్నివేశాల్లో నటించిన తమన్నా తదుపరి సినిమాలపైనా ఫోకస్ పెట్టింది. మాస్ ఆడియన్స్ని ఆకర్షిచడానికి మరిన్ని వెబ్ డ్రామాలతో పాటు కమర్షియల్ సినిమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని తమన్నా తాజా ఇంటర్వ్యూలో తెలిపింది. రజనీ సర్ తో జైలర్ .. చిరుతో భోళా శంకర్ చిత్రాల్లో నటించిన తమన్నా ఈ రెండు సినిమాలు విజయం సాధిస్తాయన్న ధీమాను కనబరుస్తోంది.

# దక్షిణాదిన అత్యుత్తమ వసూళ్లలో నంబర్- 1 నాయిక ఎవరు?

దక్షిణ భారతదేశం లోని నాలుగు చలనచిత్ర పరిశ్రమలు తెలుగు- తమిళం- మలయాళం- కన్నడ బాక్సాఫీస్ లలో రికార్డుల ను తిరగరాసిన విజయవంతమైన స్టార్లు ఉన్నారు. నాటి తరం లో %మీ% రామారావు - రజనీకాంత్ -మోహన్లాల్ సహా నేటితరం లో ప్రభాస్- యష్ వరకు దక్షిణాది నుండి వచ్చిన స్టార్ హీరోలు తమ చిత్రాల తో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ లను కూడా సవాలు చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా అగ్ర కథానాయకుల సరసన నటించిన పలువురు కథానాయికలు కూడా తమదైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జయలలిత -శ్రీదేవి వంటి తారల అడుగుజాడల్లో దక్షిణాది నుండి నేటితరం కథానాయికల్లో 50 కోట్లు పైగా గ్రాస్ వసూలు చేసే చిత్రాల లో నటిస్తున్నారు. దక్షిణాది నుంచి అత్యధిక వసూళ్లు రాబట్టిన మహిళా ప్రధాన చిత్రం ఏదీ అంటే కీర్తి సురేష్ నటించిన మహానటి రికార్డుల్లో ఇంకా ఉత్తమ స్థానం లో నిలిచి ఉంది. నాలుగు దక్షిణాది చిత్ర పరిశ్రమల నుంచి వచ్చిన సిసిమాల్లో అత్యుత్తమ నాయికా ప్రధాన చిత్రంగా 2018 తెలుగు బయోగ్రాఫికల్ డ్రామా మహానటి ఇప్పటికీ రికార్డుల్లో ఉంది. క్లాసిక్ డేస్ నటి సావిత్రి జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం లో కీర్తి సురేష్ ప్రధాన పాత్ర లో నటించింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా రూ.83 కోట్లకు పైగా వసూలు చేసి గత బాక్సాఫీస్ రికార్డుల ను బద్దలు కొట్టింది. అప్పటికే అగ్ర నాయికలుగా ఏలుతున్న నయనతార - సమంతా రూత్ ప్రభు- అనుష్క శెట్టి సాధించిన రికార్డులన్నిటినీ మహానటి బ్రేక్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన నాయికా ప్రధాన చిత్రంతో దక్షిణాది చలనచిత్ర పరిశ్రమలో కీర్తి పేరు మార్మోగింది.అనుష్క శెట్టి 2009 చిత్రం అరుంధతి 70 కోట్ల రూపాయల ను వసూలు చేసి రికార్డును నెలకొల్పింది. అనుష్క నటించిన మరో సినిమా రుద్రమదేవి కూడా అదే స్థాయి లో వసూళ్లు చేసింది. ఈ జాబితా లో భాగమతి కూడా మరో బ్లాక్ బస్టర్. ఇది ప్రపంచవ్యాప్తంగా రూ. 67 కోట్లు వసూలు చేసింది. అయితే ఈ జాబితా లో నయనతార కాస్త వెనుకబడింది. 2018లో వచ్చిన కామెడీ థ్రిల్లర్ 'కొలమావు కోకిల' నయన్ కి అత్యధిక వసూళ్లు చేసిన చిత్రం. ఇది రూ.63 కోట్లకు పైగా వసూలు చేసింది.

కీర్తి అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలు మహానటి కేవలం కమర్షియల్ గా మాత్రమే కాకుండా విమర్శకుల ప్రశంసలను దక్కించుకుంది. ఈ చిత్రం కీర్తికి ఉత్తమ నటిగా జాతీయ చలనచిత్ర అవార్డు ను సంపాదించిపెట్టింది.



# మతులు చెడగొడుతున్న సుహానాఖాన్



షారూఖ్ ఖాన్ వారసురాలు సుహానా ఖాన్ కథానాయికగా వెండితెర వెలుగులకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఖాన్ వారసుడు ఆర్యన్ కి నటనపై అంతగా ఆసక్తి లేకపోయినా తండ్రి లెగసీని ముందుకు నడిపించే గట్స్ తనకు ఉన్నాయని సుహానా నిరూపించేందుకు సిద్ధంగా ఉంది. త్వరలోనే ది ఆర్చీస్ చిత్రంతో ఈ భామ వెండితెరకు పరిచయమవుతోంది. అదే క్రమంలో సుహానాలోని స్టార్ వైబ్స్ ఇంటర్నెట్ ని ఊపేస్తున్నాయి. నిరంతరం రకరకాల వెకేషన్స్ నుంచి సుహానా హాటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తుండగా అవి అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి.

తాజాగా సుహానా ఖాన్ చిక్ బీచ్ వెకేషన్ ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ అయ్యాయి. గోవా బీచ్ లో సూర్యాస్తమయాలు, రుచికరమైన ఆహారాన్ని తన గర్లీ బ్యాచ్తో ఆస్వాధిస్తున్న త్రోబాక్ వేకే ఫోటోలను సుహానా షేర్ చేసింది. ఇందులో సుహానా హాటెస్ట్ ట్యాంక్ టాప్ - జీన్సలో వేడెక్కించే లుక్ తో ప్రత్యక్షమైంది. దీనిపై %దీఖీఖీ% అనన్య పాండే వెంటనే స్పందించింది. త్రోబ్యాక్ ఫోటోలే అయినా ఇవి ఫ్రెష్ గా రిలీజ్ కావడంతో యూత్ లో చర్చకు తావిస్తున్నాయి.

సుహానా ఖాన్ తన గోవా ట్రిప్ నుండి ఇప్పటివరకూ చూడని ఫోటోలతో తన అభిమానులకు అనుచరులకు చికిత్స చేస్తోంది. సోషల్ మీడియాల్లో అద్భుతమైన లుక్‌లతో అప్పుడప్పుడు అభిమానులను ట్రీట్ ఇస్తున్న సుహానా ఈ కొత్త లుక్ తో మరోసారి చర్చల్లోకొచ్చింది. హానా గోవా వెకేషన్ ఫోటోలు చూశాక... పిక్చర్ పర్ఫెక్ట్ లుక్ తో సుహానా కవ్వించిందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఫోటోపై అనన్య పాండే, మహీప్ కపూర్, నవ్య నవేలి నందా కూడా స్పందించారు. ఆమె కజిన్, అలియా చిబ్బా తన పోస్ట్‌కి రెండు హార్ట్ ఎమోజీలను జోడించారు.సుహానా నటించిన తొలి చిత్రం 'ది ఆర్చీస్' విడుదలకు సిద్ధమవుతోంది. జోయా అక్తర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ లో విడుదల కానుంది. ఈ చిత్రంతోనే అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నందా .. దివంగత శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ ఆరంగేట్రం చేస్తున్నారు. తాజాగా మోషన్ పోస్టర్ ని లాంచ్ చేయగా అంతర్జాలంలో వైరల్ గా మారింది. జోయా అక్తర్ స్వయంగా 'ది ఆర్చీస్' నుండి నటీనటులు సుహానా ఖాన్, అగస్త్య నందా, ఖుషీ కపూర్ ల మోషన్ పోస్టర్‌లను ఆవిష్కరించారు.సుహానా పాత్ర వెరోనికా లాడ్జ్ని పరిచయం చేసింది. జోయా ఈ పోస్ట్‌కి అద్భుతమైన క్యాప్షన్ ఇచ్చింది. "అత్యంత క్లాస్సి గాళ్ .. ఈ ప్రపంచం వెరోనికా లాడ్జ్ని బాగా చూసుకుంటుంది"అని వ్యాఖ్యను జోడించింది